వాడివేడిగా బోర్డు సమావేశం

- ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో మార్పులు చేయాలి: ఎంపీ ఈటల రాజేందర్
- కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేశ్
- బోర్డు సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలు


సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేశ్, సీఈఓ మధుకర్‌నాయక్

మారేడ్‌పల్లి, ఆగస్టు 24: కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో శనివారం బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ప్రశాంత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన వాడివేడిగా కొనసాగింది. బోర్డు సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో పాటు బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ, సీఈఓ మధుకర్‌నాయక్, హెచ్ఎండీఏ సూపరింటెండెంట్ ఇంజినీర్ యూసుఫ్ హుస్సేన్ పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

ఎలివేటెడ్ కారిడార్లపై చర్చ..

ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్లు (స్కైవేలు), రోడ్డు విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. హెచ్ఎండీఏ అధికారులు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, రోడ్డు విస్తరణ కోసం 200 ఫీట్లతో నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలపై చర్చించారు. ఈ విషయం ఎంపీ ఈటల రాజేందర్, బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ కలుగజేసుకొని 200 ఫీట్లతో రోడ్లను, స్కైవేలను విస్తరిస్తే.. వందలాది మంది ప్రజలు తమ జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉంటుందని, 200 నుంచి 120 ఫీట్లకు కుదించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని హెచ్ఎండీఏ అధికారులకు వారు సూచించారు. దీంతో హెచ్ఎండీఏ అధికారులు మరోసారి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్టు తెలిపారు.

నగరాభివృద్ధికి తోడ్పాటు: ఎంపీ ఈటల

జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు నిర్మించే ఫ్లైఓవర్, ప్యారడైజ్ చౌరస్తా నుంచి మేడ్చల్ వరకు నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ విషయంలో కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ భూములనిచ్చి, హైదరాబాద్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నదని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో 60 ఏండ్లుగా పేదలు ఇళ్లు నిర్మించుకొని నివసిస్తున్నారని అన్నారు. క్రమబద్ధీకరించేలా చూడాలని ఎంపీ ఈటల బోర్డు అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు చూపించి, భూబదలాయింపు కోరితే సమస్య పరిష్కారం అవుతుందని సీఈఓ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చెపట్టబోయే ఫ్లైఓవర్స్ నిర్మాణాలను స్వాగతిస్తున్నామని, 200 ఫీట్లు అయితే ఎంతో మందికి ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. 120 ఫీట్లకే కుదించి నిర్మాణ పనులు చేపడితే ఇబ్బందులు ఉండవని సూచించారు. కంటోన్మెంట్‌లో పని చేస్తూ మరణించిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. 5 శాతం సీలింగ్‌ను ఎత్తివేస్తూ 125 మంది అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని కోరారు.

తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. 9 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సుముఖంగా ఉందని, తగిన స్థలం చూపించాలని ఎమ్మెల్యే బోర్డు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఒకటో వార్డు నేతాజీనగర్‌లో నిరుపయోగంగా ఉన్న సీ ల్యాండ్‌ను కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. తిరుమలగిరిలోని గాంధీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో చెత్త డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాల్సిందిగా ఆర్మీని అభ్యర్థించామని, త్వరలోనే తరలిస్తామని సీఈఓ తెలిపారు. బీజేపీ నేతలు కేంద్ర నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నదని స్థానికులకు చెబుతున్నారని, కేంద్రం నిధులు ఏమైనా వస్తున్నాయా? అంటూ ఎమ్మెల్యే శ్రీగణేశ్ బోర్డు సీఈఓను ప్రశ్నించారు. స్థానికంగా చెల్లించే పన్ను, ఆర్థిక సంఘం నిధులు, సర్వీసు చార్జీల ద్వారా మాత్రమే కంటోన్మెంట్‌కు నిధులు సమకురుతాయని సీఈఓ తెలిపారు.

రూ.800 కోట్ల సర్వీస్ చార్జీల బకాయి..

కంటోన్మెంట్ బోర్డుకు సర్వీస్ చార్జీల బకాయి ఎంత ఉందని ఎమ్మెల్యే శ్రీగణేశ్ లేవనెత్తిన ప్రశ్నకు రూ.800 కోట్లు దాటాయని సీఈఓ వివరణ ఇచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా కంటోన్మెంట్ ప్రాంతాలకు సర్వీస్ చార్జీ బకాయి ఇచ్చిన కేంద్రం, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు మాత్రం ఎందుకు ఎందుకు ఇవ్వలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వెంటనే బకాయి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ సీఈఓ పల్లవి విజయ్ వన్నీ, వీకే నాయర్ పాల్గొన్నారు. కంటోన్మెంట్‌లో స్కైవేలు, రోడ్డు విస్తరణ పనులను స్వాగతిస్తున్నామని బోర్డు నామినేటేడ్ సభ్యుడు జె.రామకృష్ణ తెలిపారు.

ఫెమినా మిస్ ఇండియా ఏపీ భవ్యరెడ్డి

బొల్లారం, ఆగస్టు 24: ఫెమినా మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్-2024 విజేతగా కంటోన్మెంట్ లోతుకుంటకు చెందిన భవ్యరెడ్డి ఎంపికయ్యారు. ఒక్కో రాష్ట్రం నుంచి టాప్-5 ఫైనలిస్టులు షార్ట్‌లిస్ట్ చేసి ముంబైలో మెగా ఆడిషన్ నిర్వహించారు. ఇందులో మిస్ ఇండియా ఏపీగా భవ్యరెడ్డి అక్టోబర్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేలో పాల్గొననున్నారు. భవ్యరెడ్డి ఎంఎల్ఆర్ఐటీలో బీటెక్ పూర్తి చేశారు. ఫ్యాషన్ మోడల్ రంగంలో రాణిస్తున్నారు. భరత నాట్య కళాకారిణిగా పలు టీవీ షోల్లో ప్రదర్శనలు ఇచ్చారు. అమెజాన్, కరారీ జ్యూయలర్స్, కళామందిర్ రాయల్ బ్రాండ్లకు మోడల్‌గా పనిచేశారు.

రైల్లో అస్సాం వాసి మృతి

మారేడ్‌పల్లి, ఆగస్టు 24: రైల్లో అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన అభిజిత్ గోగాయ్ (34) ఈనెల 22న పని నిమిత్తం నగరానికి గౌహతి ఎక్స్‌ప్రెస్ రైల్లో వస్తున్నాడు. రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ఈనెల 24న ఉదయం చేరుకుంది. కాగా అభిజిత్ గోగాయ్ మృతి చెందినట్టు ప్రయాణికుల ద్వారా రైల్వే పోలీసులు సమాచారం అందుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హామీలు నెరవేర్చాలి

ఖైరతాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేటికి ఉద్యమకారులపై కేసులు ఉండడం విచారకరమన్నారు. 240 గజాల స్థలం హామీని నెరవేర్చాలని అన్నారు.

ఎమ్మెల్యే వ్యక్తిగత నిధులతో ఆలయ నిర్మాణం

ఆలయంలో పూజలు చేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ ఆగస్టు 24: బేగంపేట్ డివిజన్ వడ్డెరబస్తీలో తన వ్యక్తిగత నిధులతో నిర్మించిన ఈదమ్మ, ఎల్లమ్మ ఆలయాన్ని శనివారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. పూజల అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని పునర్ నిర్మించినట్టు తెలిపారు. కాలనీ ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రావు, శేఖర్, ఆరీఫ్, ఆలయ కమిటీ సభ్యులు స్వామి, నర్సింహ, యాదగిరి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నరసింహన్ కన్నన్‌కు విశిష్ట అవార్డు

నూఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ నరసింహన్ కన్నన్

బొల్లారం, ఆగస్టు 24: కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నరసింహన్ కన్నన్ చేస్తున్న సామాజిక సేవలకు గాను అమెరికన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ రెండు విశిష్ట అవార్డులు ప్రదానం చేసింది. 78వ ఆజాదికా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకొని న్యూఢిల్లోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో గ్రేట్ ఇండియన్ పార్లమెంట్ అవార్డు-2024, నెల్సన్ మండేలా ఫెలోషిప్ అవార్డు-2024లను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ నరసింహన్ కన్నన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డులు తనకు మరింత బాధ్యతను పెంచిందని, అమెరికన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

హోంగార్డులను పర్మినెంట్ చేయాలి

బన్సీలాల్‌పేట్, జూలై 24: రాష్ట్రంలోని 16 వేల మంది హోంగార్డులు ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని, తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ తెలంగాణ హోంగార్డుల సంక్షేమ సంఘం నాయకులు నూతన ఇంటలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. డీజీగా పదోన్నతి పొందిన ఆయనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కె.దయానంద్, నాయకులు హరిబాబు, తాహెర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో అనేక ఏండ్లుగా సేవలు చేస్తున్న తమ జీవితాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించామని చెప్పారు. సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. తక్కువ జీతాలతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, అందుకే తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయ కమిటీ మాజీ ధర్మకర్త, స్థానిక బీఆర్ఎస్ నాయకుడు రామ్మోహన్‌యాదవ్ తండ్రి మల్లేశ్‌యాదవ్ (82) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాంగోపాల్‌పేట్ పరిధి ఓల్డ్ బోయిగూడలోని వారి నివాసానికి వెళ్లి మల్లేశ్‌యాదవ్ మృతదేహం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. – బేగంపేట్

అడ్డగుట్టలో ఉచిత వైద్య శిబిరం



అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

అడ్డగుట్ట, ఆగస్టు 24: ప్రజల కోసం మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని నిర్వహించామని గాంధీ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కోటేశ్వరమ్మ తెలిపారు. అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు రోజులుగా కుటుంబ దత్తత కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించినట్టు ఆమె పేర్కొన్నారు. గాంధీ మెడికల్ కళాశాల పిన్సిపాల్ ఇందిర, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్ ఆదేశాల మేరకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న 250 మంది వైద్య విద్యార్థులు కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి సర్వే చేశారన్నారు. వైద్య శిబిరంలో భాగంగా ప్రజలకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ రాజకుమార్, వైద్యులు ప్రపూల్, వేణు, అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కాసర్ల వీరు పాల్గొన్నారు.

శునకాల నియంత్రణపై అవగాహన సదస్సు

అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ రవికిరణ్

సికింద్రాబాద్, ఆగస్టు 24: జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆధ్వర్యంలో వీధి కుక్కల నివారణపై శనివారం రాత్రి అత్యవసర సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో యూసీడీ, అర్బన్ మలేరియా విభాగం, డీసీలు, ఎఏంసీలు, పట్టణ ప్రణాళిక విభాగం, వెటర్నరీ అధికారులు పాల్గొన్నారు. ప్రతి వీధి కుక్కకు జనన నియంత్రణ తప్పని సరిగా చేయించాలని సూచించారు. అలాగే పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, శునకాల ఫీడర్స్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని చెప్పారు. ఎస్ఎచ్‌జీ, టీఎల్ఎస్ఎల్ఎఫ్, స్కూల్స్, ఆర్‌డబ్ల్యూఎలకు అవగాహన కల్పించాలన్నారు. జనన నియంత్రణ చేయని శునకాల (చెవి కత్తిరించని)కు జీహెచ్ఎంసీ జియో లోకేషన్‌లో ఫొటోలు పంపించాలని చెప్పారు.

దివ్యాంగులకు చేరని ట్రై సైకిల్

- ఆరు నెలలుగా బస్తీ రోడ్డుపైనే
- నిరుపయోగంగా మారిన వైనం
- ఇకనైనా స్పందించరూ..


బల్కంపేట బస్తీలో నిరుపయోగంగా మారిన ఎలక్ట్రిక్ ట్రై సైకిల్

అమీర్‌పేట్, ఆగస్టు 24: బల్కంపేట బస్తీలోని ఓ వీధిలో ఎండకు ఎండి వానకు తడుస్తూ ఉండిపోయింది ఎలక్ట్రిక్ ట్రై సైకిల్. దివ్యాంగులను ఆదుకుంటాం అంటూ గొప్పలు చెప్పుకొనే రాజకీయ నాయకుల ప్రచారానికి మాత్రమే పరిమితమైంది. ఏ దివ్యాంగుడికి ఇచ్చినా సంబురపడిపోయేది. ట్రై సైకిల్‌ను ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు ముందు స్థానిక ఎంపీ అభ్యర్థి, ప్రస్తుత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అమీర్‌పేట్ డివిజన్ బల్కంపేట బస్తీలో పర్యటించి అందజేయాల్సి ఉంది. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ ఏడీఐపీ పథకంలో భాగంగా 'దివ్యాంగ్‌జన్' ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను మంజూరు చేసింది. ఎన్నికల ప్రచారం హడావిడి కావడంతో అక్కడే ఉన్న ఓ పవర్ బోరు విద్యుత్ కనెక్షన్ లేకపోయినా తాత్కాలిక కనెక్షన్‌తో ప్రారంభించారు. కానీ ట్రై సైకిల్‌ను మాత్రం అక్కడే వదిలేసి పోయారు. దీంతో అప్పటి నుంచి బస్తీలోని ఓ మూలన ఎండకు ఎండి వానకు తడుస్తోంది. నాయకులు, అధికారులు ఇకనైనా స్పందించి ట్రై సైకిల్‌ను లబ్ధిదారుకు అందజేయాలని పలువురు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఆగస్టు 24: అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. అడ్డగుట్టలోని ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన శివరాత్రి రాజు (40) కూలీ. అవసరాల కోసం పలువురి వద్ద అప్పు చేశాడు. తిరిగి చెల్లించలేని స్థితిలో జీవితంపై విరక్తి చెంది ఘటుకేసర్-చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య బీదర్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రుతు స్రావంపై అవగాహన

వడ్డెరబస్తీలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

అడ్డగుట్ట, ఆగస్టు 24: తుకారాంగేట్ వడ్డెరబస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో బ్లూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులు, మహిళలకు రుతు స్రావంపై అవగాహన నిర్వహించారు. పౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ యుక్త వయస్సులో వచ్చే మార్పులపై ప్రతి అమ్మాయి అవగాహన పెంచుకోవాలని సూచించారు. సుమారు 70 మంది మహిళలు, వారికి శానిటరీ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెరబస్తీ అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, సుష్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

అడ్డగుట్ట, ఆగస్టు 24: మెట్టుగూడ దూద్‌బావి ప్రభుత్వ పాఠమిక పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడి, గోపిక వేషధారణతో ఆడిపాడి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేకలమండి ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారుల వేషధారణలు, నృత్యాలు సందడి చేశారు – బన్సీలాల్‌పేట్

దూద్‌బావి ప్రాథమిక పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

బోయిన్‌పల్లిలో జరిగిన వేడుకల్లో చిన్నారులు

వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు

సికింద్రాబాద్, ఆగస్టు 24: నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చైర్మన్ దండుగుల చందర్ అన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదం సంతోష్‌కుమార్‌తో కలిసి చైర్మన్ దండుగుల చందర్ ప్రారంభించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ఆలయ కమిటీ సభ్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ప్రణవ్‌కుమార్, కమిటీ సభ్యులు బేతాళ నరేశ్, కైలాస అరుణ్‌కుమార్, ఎంపీ నాందేవ్, ఆర్యవైశ్య సంఘం సికింద్రాబాద్ అధ్యక్షుడు పొద్దుటూరి వెంకటేశ్వర్‌రావు(బాబు), జామ అనిల్‌కుమార్, హరికాంత్ ముదిరాజ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సుజాత మహారథికి డాక్టరేట్

ఖైరతాబాద్: నిమ్స్ దవాఖానలో పీహెచ్‌డీ వైవా శనివారం నిర్వహించారు. రిహాబిలిటేషన్ మెడిసిన్ అంశంలో థీసిస్‌ను సమర్పించిన వైద్యురాలు సుజాత మహారథికి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పీహెచ్‌డీ పట్టా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ మంజు జైన్, డాక్టర్ రాజు అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **M.Subramanya Chandrasekhar** is the owner of Flat No. 304, M.No. 7-1-414/16/1/304, Third Floor, Siri Towers, Built up area 1000 Sft. with an undivided share of land admeasuring 25 Sq.yds. out of 1136.15 Sq.yds., Plot No. 5, situated at Ameerpet, Hyderabad who acquired the same vide Registered Sale Deed No. 1485/2024, Dated 14-05-2024. The Original Link Document Registered Sale Deed No. 285/1998, Dated 21-02-1998 is lost.

Whosoever has found the above mentioned Original Document and whoever has got any claims or rights over the above mentioned property. Please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

సేవకు ముందుకు రావడం అభినందనీయం

మారేడ్‌పల్లి, ఆగస్టు 24: పేద వధూ, వరులకు పుస్తె, మట్టెలు, పెళ్లి వస్త్రాలు ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్తలు పబ్బ శ్రీనివాస్, పబ్బ సాయి మనోజ్ సంయుక్తంగా వచ్చే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య 116 జంటలకు పుస్తె, మట్టెలు, దస్తువులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. బోయిన్‌పల్లిలోని డైయిమాండ్ పాయింట్ వద్ద సామూహిక వివాహాల కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండేందుకు సామాజిక సేవ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యాక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్, ముప్పిడి మధుకర్, సదానంద్‌గౌడ్, తేజ్‌పాల్, యాదగిరి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తి నా క్లయింటు శ్రీ నీలం సత్య ప్రకాష్‌కు చెందినదని సాధారణ ప్రజానికానికి మరియు ప్రైవేట్ మరియు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు తెలియజేయడమైనది. శ్రీమతి ఎన్.ఉదయశ్రీ తండ్రి ఎన్.మార్కండేయ, భర్త శ్రీ టి.ప్రవీణ్ కుమార్, వయస్సు: సుమారు 48 సంవత్సరాలు, గృహిణి, నివాసం: ఇం.నెం.12-1-1033, నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500017 మరియు శ్రీమతి ఎన్.జయశ్రీ భర్త శ్రీ తిమిరి కృష్ణ సాయి ప్రవీణ్, వయస్సు సుమారు 52 సంవత్సరాలు, గృహిణి, నివాసం: ఇం.నెం.1-10-72/2బి, సాయికృప చికోటి గార్డెన్స్, బేగంపేట్, సికింద్రాబాద్, హైదరాబాద్-500016 వారు కొంతమంది నీతినియమాలు లేని వారి సహాయంతో డాక్యుమెంట్ నెం.1261/2024, 1262/2024, 1412/2024 తేది: 30.03.2024 ద్వారా సబ్ రిజిస్ట్రార్ మారెడ్‌పల్లి, సికింద్రాబాద్ వారి కార్యాలయం వద్ద తప్పుడు మరియు కల్పిత డాక్యుమెంట్లను సృష్టించారు. తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి మరియు ఉపయోగించి ఇతరులకు సదరు షెడ్యూల్ ఆస్తులను విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారని మరియు లీడింగ్ పబ్లిక్ మరియు ప్రైవేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ మరియు బ్యాంకుల ద్వారా రుణాలు పొందుటకు ప్రయత్నిస్తున్నారని తెలియచచ్చింది.
షెడ్యూల్ ఆస్తికి సంబంధించి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించినందుకు గానూ శ్రీమతి ఎన్.ఉదయశ్రీ, శ్రీమతి ఎన్.జయశ్రీ మరియు వారి అనుచరులపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయబడినది. పోలీసులు సదరు విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారు మరియు సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి కోర్టులో క్రిమినల్ మరియు సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మీకు తెలియజేయడమైనది.
అందువల్ల శ్రీమతి ఎన్.ఉదయశ్రీ, శ్రీమతి ఎన్.జయశ్రీ మరియు వారి అనుచరులు మరియు ఇతరులతో దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తికి సంబంధించి కుదుర్చుకున్న ఏదేని లావాదేవీ చెల్లనిదిగా పరిగణించబడును మరియు నా క్లయింట్ శ్రీ నీలం సత్య ప్రకాష్ వారిపై తగిన లీగల్ సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటారని మరియు అన్ని పర్యవసానాలకు సదరు వ్యక్తులు బాధ్యులు అవుతారని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరాలు

1. తెలంగాణ రాష్ట్రం లాలాపేట సర్కిల్-29 వద్ద GHMC, హైదరాబాద్ జిల్లా, మారెడ్‌పల్లి మండలం, లాలాపేట్, బ్లాక్ నెం.1, వార్డ్ నెం.12, 628.64 చ.అ. RCC ప్లింత్ ఏరియా, 196.66 చ.గజాలు లేదా 164.43 చ.మీటర్లు, (PTI No.1181219652), MCH No.12-1-4/25, ఇం.నెం.25/2RT, సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: ఇం.నెం.22/2RT, తూర్పు: ఇం.నెం.24/2RT, పడమర: ఇం.నెం.26/2RT.
2. తెలంగాణ రాష్ట్రం లాలాపేట సర్కిల్-29 వద్ద GHMC, హైదరాబాద్ జిల్లా, మారెడ్‌పల్లి మండలం, లాలాపేట్, బ్లాక్ నెం.1, వార్డ్ నెం.12, RCC 837అ.ఫౌండేషన్ ఏరియా, 207.55 చ.అ. గజాలు లేదా 173.54 చ.మీ, ఆవరణ నెం.